ప్రజల మాట ప్రగతి బాట

మల్కాజిగిరి నియోజకవర్గం


## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు

**ఇంగ్లీష్ మీడియంలో బోధన..**
**విద్యార్థులకు మధ్యాహ్న భోజనం**
**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**



నేరేడ్‌మెట్‌లోని జిల్లా పరిషత్ స్కూల్

మల్కాజిగిరి, నవంబర్ 5: ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంలో తరగతులు నిర్వహిస్తుండటంతో పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరిలోని ప్రభుత్వ బాలబాలికల స్కూల్, నేరేడ్‌మెట్‌ల్‌లోని ప్రభుత్వ ప్రాథమిక స్కూల్, యాప్రాల్, ఓల్డ్ సఫిల్‌గూడ, బీజేఆర్ నగర్ , మౌలాలి గాంధీనగర్, అల్వాల్‌లోని ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం తరగతులు నిర్వహిస్తున్నారు. పేద బడుగు వర్గాల ప్రజలు ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు కట్టలేక చాలా ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంలో పిల్లలకు చదువులు చెబుతున్నామంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు బడి బాటలో కాలనీల్లో ర్యాలీగా తిరిగి ప్రచారం చేశారు. దీంతో పేద తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్ల నుంచి తీసుకువచ్చి ఇక్కడ చేర్పించారు. దీంతో నెలనెల ఫీజుల బాధత ప్పింది. ముఖ్యమంత్రి కేసీఆర్ దయవల్ల మా పిల్లలు ఇంగ్లీష్ చదువుతో పాటు మధ్యాహ్నం కడుపు నిండా భోజనం చేస్తున్నారని తల్లిదండ్రులు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తరగతులతో పాటు పోషకాహారాలతో కూడిన మధ్యాహ్నం భోజనం అందజేస్తున్నారు. వారంలో మూడు రోజులు గుడ్డు ఇస్తున్నారు. విద్యార్థులకు ఉచితంగా టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్‌తో పాటు యూనిఫాం ఇస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యపైన శ్రద్ధ పెట్టి.. విద్యా వ్యవస్థలో మార్పులకు తీసుకురావాలని భావించి.. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంలో బోధనలతో పాటు మధ్యాహ్నం భోజనం చేపట్టారు. దీంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి నియోజవవర్గంలోని 50 ప్రభుత్వ స్కూళ్లలో 11,575మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం, ఉర్దూ మీడియంలో 27మంది చదువుతున్నారు. వీరికి ఉచితంగా టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫాంతో పాటు ప్రతి రోజు ఉచితంగా మధ్యాహ్నం భోజనం అందజేస్తున్నారు.



మల్కాజిగిరి జిల్లా పరిషత్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అల్వాల్ సర్కిల్ పరిధిలో ప్రచారం చేస్తున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మమతరాజశేఖర్‌రెడ్డి, మహిళలు

### సంక్షేమ ఫలాలు అందరికి అందేలా కృషి : కార్పొరేటర్లు

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 5: సంక్షేమ ఫలాలు అందరికి అందేలా కృషి చేస్తామని వెంకటాపురం, అల్వాల్ డివిజన్‌ల కార్పొరేటర్లు సబితాకిశోర్ , శాంతిశ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కిశోర్, మోసిన్, మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరినాథ్, సునీల్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో గులాబీ జోరు

- **సంక్షేమం, అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**
- **గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**

నేరేడ్‌మెట్, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు బంగారు భవిష్యత్ ఉందని నమ్ముతూ, ఇతర పార్టీల నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గౌతంనగర్ డివిజన్, జ్యోతినగర్‌లో మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. అమీర్‌పేట్ మాజీ కార్పొటర్ వెంకటరమణ (రాఘవన్), తన అనుచరులతో భారీ ర్యాలీతో వచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సుపరిపాలన సాధ్యమని కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు పదేండ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేశారని తెలిపారు. సీఎం పాలనలో సాగు, తాగునీరు , కరెంటు, వివిధ సంక్షేమ ప థకాలను ప్రజలకు అందించారన్నారు. ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు అభివృద్ధి, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. అలాగే..నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ప్రచారం నిర్వహించి.. కారు గుర్తుకు ఓటువేసి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నం దికంటి శ్రీధర్, జితేందర్ రెడ్డి, రాముయాదవ్, వీరేశం యాదవ్, మురళీధర్, టీఎన్ కృష్ణగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గౌలీకర్ రవీందర్, జస్బీర్ సింగ్, వేణునాయుడు , తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ వెంకటరమణతో ర్యాలీలో పాల్గొన్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ వెంకటరమణ



నేరేడ్‌మెట్ , ఆర్కేపురంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



నేరేడ్‌మెట్‌లో ఇంటింటికి మ్యానిఫెస్టోతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**ప్రజల కోసం పనిచేస్తాం..**

# ఆశీర్వదించండి

**మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, నవంబర్ 5: ప్రజల కోసం పనిచేస్తాం.. ఓటు వేసి గెలిపించాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చ బొల్లారం, మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్, గౌతంనగర్ డివిజన్‌లలోని బస్తీలు, కాలనీల్లో ఆయన పాదయాత్ర చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అర్హులైన వారికి బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని, మల్కాజిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడానికి కావల్సిన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రజలకు సేవచేయకుండా స్వార్థంతో కాలయాపన చేసిన ఎమ్మెల్యే మైనంపల్లిని ఇంటికి పంపాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిపనులతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుపరుస్తుండడంతో వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం హర్షణీయమని, వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతారాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, మంజులగౌడ్, నర్సింగరావు, నాయకులు పరశురాంరెడ్డి, వీరేశం యాదవ్, రాముయాదవ్, గౌలికర్ రవీందర్, రమేశ్, నాగకుమారి, విజయకుమారి, వైశాలిపాల్గొన్నారు.



మల్కాజిగిరి డివిజన్‌లో డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి బహుకరిస్తున్న నాయకులు



మల్కాజిగిరి డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న జగదీశ్‌గౌడ్, మంజులగౌడ్



మచ్చ బొల్లారంలోని హోటీ ట్రినిటీ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి సర్కిల్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న అభ్యర్థి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్